# కారుణ్య నియామక పత్రాలు అందజేత



**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు సోమవారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం ఎం.షాలెం రాజు మన సంస్థ సి అండ్ ఎండి ఆదేశాల మేరకు సోమవారంన '05' మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరిగింది. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఇప్పటివరకు కొత్తగూడెం ఏరియాలో 516 మంది కి కారుణ్య నియామక పత్రాలు



అందచేశామని, వారు కంపెనీలో బదిలీ వర్కర్ లాగా నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజిఎం (పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, సీనియర్ పిఓలు సుధాకర్, మురళి, ఏరియా రక్షణాధికారి ఎం వెంకటేశ్వర్లు, జీకే ఓసి సీనియర్ పిఓ ఎం.శ్రావణ్ కుమార్, పివికె.5 ఇంక్లైన్ సీనియర్ పిఓ అజయ్, జూనియర్ ఆసిస్టెంట్ ఆర్.ఇంద్రావతి, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ ఆధ్వర్యంలో ఘనంగా

# కెటిఆర్ జన్మదిన వేడుకలు

**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐ.టీ, పురపాలక శాఖ మంత్రి కే.తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు సూచన మేరకు, టీబీజీకేయస్ అధినాయకత్వం పిలుపు మేరకు సోమవారం ముఖ్యఅతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరావు, ఎంపీపీ భధావత్ శాంతి పాల్గొని, కేక్ కట్ చేసి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వక్తలు మాట్లాడుతూ కేటీఆర్ మన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి శాఖలో ప్రపంచవ్యాప్తంగా గర్వంగా చెప్పుకునే విధంగా హైదరాబాదులో ఐటి రంగాన్ని విస్తరింపజేసి ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసే విధంగా కీర్తి ప్రతిష్టలు కలుగ చేశారని తెలిపారు. వారు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని, వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు టీబీజీకేస్ కొత్తగూడెం ఏరియా ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో 11



మెన్ కమిటీ సభ్యుడు కాపుకృష్ణ, రీజనల్ సెక్రెటరీ కూసాన వీరభద్రం, గోపు కుమార్ స్వామి, మోహన్ రెడ్డి, విప్లవ్, బి.రాజేశ్వరరావు, వల్లాల శంకర్, నిమ్మల రాజు, జోసెఫ్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, శనిగరపు శంకర్, ఎండి సత్తార్ పాష, శనిగరపు కుమార్, కే నట్రాజ్, సుద్దాల నరసింగం, టీబీజీకేఎస్ నాయకులు బి.రవీందర్, సకినాల సమ్మయ్య, సదానందం, నాగ మోహన్, రవికుమార్,




ఉమేష్, కుమారస్వామి, టిఆర్ఎస్ రాజు, రాజశేఖర్,వేజ్జల శ్రీనివాస్,కొమురయ్య, కలవల శ్రీనివాస్, ప్రకాష్, హైదర్ అలీ, పోశం శ్రీనివాస్, రామచారి, శ్రీనివాస్, లెనిన్, పి.ఆర్.సి.రెడ్డి, ఎం.డి రహీం, ఖాజా పాషా, ఎండి అన్వర్, పూర్ణ, కట్ల శ్రీనివాస్, భాను కమల్, నాగేశ్వరరావు, టి.రమేష్, వినయ్,ఈశ్వరరావు, శ్రీనివాస్,టీబీజీఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగు లు, డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.





## సోలార్ పంప్ సెట్టు ప్రారంభం

**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

ఆర్.పి.ఎన్.సి.ఆర్.ఏ.పి నిధుల కింద జేవిఆర్ ఓసి-1, ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ కొరకు విడుదల చేసిన నిధులతో సత్తుపల్లిలోని కొత్తూరు గ్రామం పంచాయతీ పరిధిలో నిర్మించిన సోలార్ పంప్ సెట్టును సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం శాలెం రాజు, జివిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎస్.వెంకటాచారి, మండల ప్రజా పరిషత్ చైర్మన్ డి.హైమావతి, కొత్తూరు సర్పంచ్ ఓ.విజయలక్ష్మి, జేవిఆర్ ఓసి సీనియర్ పిఓ కే.దేవదాస్, జేవిఆర్ ఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ సంతోష్, ఫిట్ సెక్రెటరీ ఉపేంద్ర చారి, అధికారులు, కొత్తూరు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## భిక్షాటన చేసిన గ్రామపంచాయతీ కార్మికులు

**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం లక్ష్మీదేవి పల్లి మండలం గ్రామపంచాయతీ కార్మికులు వారు చేస్తున్న సమ్మె 19వ రోజు భాగంగా బిక్షాధన కార్యక్రమం చేయటం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది కార్మికులు కష్టపడితేనే అవార్డులు పొందినారు కానీ వారి సమస్యలు మాత్రం ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం చొరవ చూపి వారు చేస్తున్న న్యాయమైన సమ్మెను పరిష్కరించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 61 ప్రకారం జీతాలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికుడు మనీ మరణించిన ఎడల 10 లక్షల రూపాయల బీమా ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కార్మికులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాశి వెంకన్న, చుంచుపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జేఏసీ కన్వీనర్ దుంపల అమర్ నాథ్, గౌరవ అధ్యక్షులు కిషోర్ కుమార్, మంజుల, కనకలక్ష్మి, వెంకన్న, ప్రవీణ్, సలీం, అనిల్, ఐలయ్య, నాగేశ్వరరావు, సరోజ, పూర్ణం, దుర్గాప్రసాద్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులంటే ప్రభుత్వానికి

# బానిసల్లాగా కనిపిస్తున్నారా?

- పంచాయితీ కార్మికులకు ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలి
- ఎంపీడీవో ఆఫీసు ముందు రెండు గంటలపాటు ధర్నా
- నోటీసు కాపీలను దగ్ధం చేసిన కార్మికులు
- కార్మికులను బెదిరిస్తే సహించేది లేదు
- సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి




**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

పంచాయతీ కార్మికులను తొలగిస్తామని బెదిరిస్తూ నోటీసులు తీసుకోవాలని, కార్మికులను అధికారులు ఒత్తిడి చేయటాన్ని బెదిరింపులకు పాల్పడ్డాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు చర్ల మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి ఎంపిఓ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. నోటీసులు ఇచ్చి కార్మికులను వేధింపులకు గురి చేయటం మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు అంటే ప్రభుత్వం బానిసలుగా భావిస్తుందని, వారిని మనుషులుగా గుర్తించాలని సూచించారు. వేతనాల పెంచమంటే నోటీసులు ఇచ్చి భయపెడతారా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు రక్షించే పంచాయతీ కార్మికుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్క లేదా అని సిఐటియు ప్రశ్నించింది. నోటీసులు రద్దు చేసే అంతవరకు ఎంపీడీవో కార్యాలయం నుంచి ధర్నాను విరమించేది లేదని సిఐటియు స్పష్టం చేసింది దీంతో ఎంపీ ఓ ధర్నా దగ్గరికి వచ్చి పై అధికారుల ఆదేశాల మేరకే మేము పనిచేస్తున్నామని మీ ధర్నా డిమాండ్లను డిపిఓకి జిల్లా కలెక్టర్ తెలియజేస్తానని హామీ ఇచ్చారు. నోటీసులు జారీ చేయకుండా పై అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు శాంతించారు ప్రభుత్వం కావాలని చర్చలు జరిపి సమస్యను పరిష్కారం చేయకుండా వేధింపులకు పూనుకుంటుందని సిఐటియు విమర్శించింది. సమ్మె పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం వద్ద నోటీసు ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు మండల కార్యదర్శి, జేఏసీ సమ్మె నిర్వహణ కన్వీనర్ కళ్యాణ్, నాయకులు ప్రేమ్ కుమార్, విజయ్, సంతోషమ్మ ,కల్లూరి నరసింహారావు, కృపాల్, లింగమూర్తి, లక్ష్మణ్, ప్రసాద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.









## నేడు ఏరియా లెవెల్ త్రైపాక్షిక భద్రత సమావేశం

### ఏర్పాట్లు పరిశీలించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్

**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

ఆర్ సి ఓ క్లబ్ రుద్రంపూర్ నందు నేడు 18వ ఏరియా లెవెల్ త్రైపాక్షిక భద్రత సమావేశం కొరకు ఆర్‌సి ఓఏ క్లబ్‌లోని జరుగుతున్న పనులను సోమ వారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు సమీక్షించడం జరిగి నది. ఈ కార్యక్రమములో ఎస్ ఓ టు జిఎం జి.కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏరియా రక్షణాధికారి ఎం వెంకటేశ్వర్లు, సిఎంవోఏఐ ప్రెసి డెంట్ పాలడుగు శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణ రెడ్డి, ఏరి యా ఏరియా వర్క్ షాప్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ అనిల్, సీనియర్ పిఓ జేవిఆర్‌ఓసి కే.దేవదాస్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య నాయక్‌లు పాల్గొన్నారు.





## ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నమెంట్‌లో

# సింగరేణి జైత్రయాత్ర

### వరుసగా రెండు మ్యాచ్ లో విజయంతో సెమిఫైనల్‌కు..

**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నమెంట్‌లో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. హైదరాబాద్‌లోని మొత్తం 8 ప్రభుత్వ రంగ సంస్థలు తలపడుతున్న ఈ టోర్నీలో గ్రూప్ -ఏలో సింగరేణి సహా ఈసీఐఎల్, మిధానీ, ఎన్ఆర్ఎస్ఈ ఉన్నాయి. గ్రూప్-బీలో ఎన్ఎండీసీ, బీఎస్ఎన్ఎల్, బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్ జట్టు ఉన్నాయి. ఈ నెల 16న ఈసీఐఎల్ మైదానంలో ఈసీఐఎల్‌తో జరిగిన మ్యాచ్‌లో సింగరేణి జట్టు 15 పరుగుల తేడాతో గెలుపొందగా... ఆదివారం సాయంత్రం(23వ తేదీన) హైదరాబాద్‌లోని విజయ్ ఆనంద్ గ్రౌండ్‌లో మిధానీతో జరిగిన పోటీలో 16 పరుగులతో విజయ ఢంకా మోగించింది. దీంతో గ్రూప్-ఏ లో నాలుగు పాయింట్లతో అగ్ర స్థానం సాధించడంతో పాటు ఇంకో లీగ్ మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీ ఫైనాల్‌లోకి ప్రవేశించినది. సింగరేణి జట్టు విజయంలో కెప్టెన్ శశికాంత్, మిడిల్ ఆర్డర్ ఆటగాడు శశ్వంత్, బౌలర్లు జగదీష్, హరికిషన్, చిరంజీవిలు కీలక పాత్ర పోషించారు.

# మొక్కలే ప్రాణకోటికి జీవనాధారం

- పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- మొక్కలని నాటడం వలన వేడి ఉష్ణోగ్రతలు తగ్గుదల
- సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ తమ ప్రత్యేక రోజుల్లో మొక్కలు నాటాలి
- టిజివోస్ జిల్లా అధ్యక్షుడు జోన్ చైర్మన్ లయన్ సంగం వెంకట పుల్లయ్య
- లయన్స్ క్లబ్ కొత్తగూడెం ఆద్వర్యంలో పర్యావరణ పరిరక్షణ వారం
- మొడటి రోజు బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటిన సంగం వెంకట పుల్లయ్య







శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)

మొక్కలే ప్రాణకోటికి జీవనాధారమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, మొక్కలని నాటడం వలన వేడి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని, సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ తమ ప్రత్యేక రోజుల్లో మొక్కలు నాటాలని టిజివోస్ జిల్లా అధ్యక్షుడు జోన్ చైర్మన్ లయన్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 ఇచ్చిన పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మరియు మిల్లిన్నియం 320-ఈ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పర్యావరణ పరిరక్షణ వారం (24 జూలై నుండి 31 జూలై వరకు ) ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి రోజున కార్యక్రమంలో భాగంగా బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథి టిజివోస్ జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ సంగం వెంకట పుల్లయ్య మొక్కలు నాటారు. పాఠశాల ప్రధనోపాధ్యాయురాలు బూరుగు మధురవాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జోన్ చైర్మన్ సంగం వెంకట పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమస్త మానవాళి మనుగడకు మొక్కలు ప్రాణధారమని అన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ తమ పుట్టిన రోజులు, పెండ్లి రోజులు వంటి ప్రత్యేక రోజుల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రీజినల్ చైర్మన్ లయన్ గబ్బేట రాజన్న మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రోగ్రాం చైర్మన్ లయన్ కూర శ్రీధర్ మాట్లాడుతూ మొక్కలని నాటడం వలన వేడి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అన్నారు. లయన్స్ క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో గడచిన రెండు దశాబ్దల కాలంలో పది లక్షలకు పైగా మొక్కలని నాటినట్లు, పంచినట్లు, పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి, రీజినల్ చైర్మన్ లయన్ గబ్బేట రాజన్న, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడం అధ్యక్ష కార్యదర్శులు లయన్ షేక్ దస్తగిరి, లయన్ లగడపాటి రమేశ్, ప్రోగ్రాం చైర్మన్ కూర శ్రీధర్, మిల్లిన్నియమ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్ గుత్తుల శ్రీనివాస్, లయన్ సక్రు లయన్ వనితా, పాఠశాల విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.



### దళితులకు పక్కా ఇల్లు

# మంజూరు చేయాలి

**మాజీ ఎమ్మెల్సీ టీపిసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు**

శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)

దళితులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్సీ టీపిసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజక వర్గం పాత కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో 35 సంవత్సరాల క్రితం దళితులకి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించడం జరిగిందని, నేడు అవి శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. పోయిన సంవత్సరం ఇదే వర్షా కాలంలో అనేక ఇల్లులు కూలిపోయి అనేక రకాలుగా నష్టపోయినటువంటి దళితులకి స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సర కాలం గడుస్తున్న నేటికీ వారికి ఎలాంటి ఇల్లులు ఇవ్వకపోగా రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటి నిర్మాణానికి మూడు లక్షల ఇస్తున్నానని హామీ ఇచ్చింది తప్ప ఈ నియోజకవర్గంలో ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని ఇప్పటికైనా ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారికి దళిత బంధుతో పాటుగా డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా అక్కడున్నటు వంటి ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని లేని పక్షంలో తెలంగాణ శాసనసభాపక్ష నాయకులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి సమస్యని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వారితో పార్టీ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్ జె.బి శౌరి, జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు మహమ్మద్ గౌస్, మేకల ప్రకాష్ రావు, గాండ్ల సురేష్, మందా హనుమంతు, కుసపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..





### యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా

# డిస్టిక్ కో- ఆర్డినేటర్‌గా తేజావత్ శ్రీనివాస్

**నియామక పత్రం అందించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఆబిద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కో- ఆర్డినేటర్‌గా తేజవత్ శ్రీనివాస్‌కు నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు , సొసైటీ డైరెక్టర్ కర్నాటి.రామచందర్ రావు, చింతలపూడి వెంకన్న, బోడా బద్రు, ధరావత్ రమేష్, వాంకుడోత్.శ్రీకాంత్, ముక్తేశ్వర్ రావు, బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ న్యాయవాదుల సంఘం ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ కేటీఆర్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాలలో అత్యున్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ బాధ్యులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్

- కేటీఆర్ కృషితో ఐటి రంగాన్ని రాష్ట్రంలో కొత్తపుంతలు
- తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచిన యువ కెరటం
- ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్బంగా పూల మొక్కల పంపిణీ
- పలువురి చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టిన కొల్లు పద్మ



**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

విజన్ ఉన్న నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అని, కేటీఆర్ కృషితో ఐటి రంగాన్ని రాష్ట్రంలో కొత్తపుంతలు తొక్కుతూ వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు అందించారని, తండ్రికి తగ్గ తనయుడిగా... తనదైన శైలిలో సమస్యలను పరిష్కరిస్తూ.. అందరివాడిలా నిలిచిన యువ కెరటం కేటిఆర్ అని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ అన్నారు. మాజీ మంత్రి, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో వనమా రాఘవేంద్రరావు సూచనలతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు పూల మొక్కలు పంపిణీ చేశారు. పలువురి చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి ఎల్లవేళలా కృషి చేస్తూ.. యువ నాయకుడిగా దేశంలోనే అత్యంత ప్రభావశీల రాజకీయ యువ కిశోరంగా తండ్రికి తగ్గ తనయుడిగా మన్ననలు పొందుతున్న రాష్ట్ర పురపాలక శాఖ, ఐటీ శాఖ మాత్యులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగమణి, ఉమ, కుమారి, వసంత, నందిని, శిరీష, చైతన్య, శైలజ, జయ, పూజిత, క్రిష్ణవేణి, లావణ్య, తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.



## ట్రైకార్ రుణాలలో అవకతవకలపై

# కలెక్టర్‌కి ఫిర్యాదు

- పాల్వంచ ఆర్టీసీ బస్టాండు అభివృద్ధి పనులపై బీఎస్పీ వినతి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

కలెక్టరేట్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలంలో ట్రైకార్ రుణాల పేరు మీద పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఈ మేరకు సోమ వారం ఆయన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పాల్వంచ బస్టాండ్ అభివృద్ధి కోసం జనవరిలో మంజూరైన 41 లక్షల నిధుల పనులను సైతం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండలంలో గిరిజనుల కోసం 180 యూనిట్ల ట్రైకార్ రుణాల లబ్ధిదారుల ఎంపిక జరగాల్సి ఉందని తెలిపారు. వాస్తవానికి ఈఎంపిక ప్రక్రియలో వితంతువులకు, దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా వాటిని తుంగలో తొక్కి ఇష్ట రాజ్యంగా రుణాల ఎంపిక ప్రక్రియను చేపట్టారని ఆరోపించారు ఈ ట్రైకార్ రుణాలపై తగిన విచారణ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ ఏడాది జనవరి నెలలో పాల్వంచ బస్టాండ్ అభివృద్ధి కోసం 41 లక్షల నిధులు మంజూరు అయినట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసినట్లు కలెక్టర్ దృష్టికి కామేష్ తీసుకువచ్చారు. శంకుస్థాపనలు చేసి ఏడు నెలలు కావస్తున్న పాల్వంచ బస్టాండ్ కి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న ఒక్క రూపాయి పనులు సైతం జరగడం లేదని, పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా పాల్వంచ పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను సంబంధిత అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేయగా ఈ ఏడాది అభివృద్ధి పనులు అంటూ మొక్కుబడిగా శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకున్నారని, వర్షాకాలం సమీపించ డంతో పాల్వంచ బస్టాండ్ లోపల బస్టాండ్ ప్రాంగణం అస్తవ్యస్తంగా ఉందని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, గుడివాడ రాజేందర్, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, గూగులోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**శామ్, జూలై24(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని రామచంద్ర బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 2005 -2006 విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సుమారు 70 మంది విద్యార్థులు ఒకచోట చేరి తమ చిన్ననాటి స్కూల్ జ్ఞాపకాలన్నీ ఒకరితో ఒకరు పంచుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట చేరి వారి వారి మధురానుభూతులను వివరించుకున్నారు. ఒకరి తర్వాత ఒకరు వారు ఏ వృత్తులలో ఏమేం చేస్తున్నారో అందరికీ తెలియజేయడం జరిగింది. తరువాత వారికి పాఠాలు బోధించిన గురువులందరినీ కూడా సన్మానించి వారి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. గురువులందరు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచినారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాల ద్వారా ఎక్కడెక్కడో తమతమ వృత్తులలో చాలా బిజీగా ఉన్న వారందరూ కూడా ఒక్కచోట చేరి మమ్ముల్ని సన్మానించడం మాకెంతో గర్వకారణంగా ఉందని చెప్పి ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి భోజనాలు చేయడం జరిగింది.




## టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం ప్రారంభం

**హైదరాబాద్, జూలై24(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ టూరిజం సహకారం అందిస్తున్న భారతదేశంలో అతిపెద్ద రీజినల్ ఈవెంట్స్ అసోసియేషన్‌లలో ఒకట్కెన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ప్రతిష్టాత్మకమైన టీసీఈఐ ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్ 2023 సదస్సు మరియు టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి %డ% హైటెక్స్‌లో 2023 జూల్కె 24 మరియు 25వ తేదీలలో రెండు రోజలపాటు అట్టహాసంగా జరగుతున్న ఈ కార్యక్రమాలు నేడు ఘనంగా ప్రారంభమైనాయి. ముఖ్య అతిథి తెలంగాణ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఈరోజు హెచ్ఐసిసి అండ్ హైటెక్స్‌లో ప్రతిష్టాత్మక సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ (ఎస్ఐడబ్ల్యుపీసీ) మరియు టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమా లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీసీఈఐ, ప్రెసిడెంట్, బలరామ్ బాబుబీ టీసీఈఐ, జనరల్ సెక్రటరీ, రవి బూర, ఎస్ఐడబ్ల్యుపీసీ, కన్వీనర్, శ్రవణ్ మాదిరాజు బీ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్, కన్వీనర్, రమేష్ ముప్పన బీ టీసీఈఐ, ట్రెజరర్, తౌఫిక్ ఎమ్ ఖాన్ బీ టీసీఈఐ, కో-కన్వీనర్ అండ్ జాయింట్ సెక్రటరీ, ఫర్హా ఖుదారీ బీ టీసీఈఐ, కో-కన్వీనర్ అండ్ ఎగ్జిక్యూటీవ్, డాక్టర్ సౌరభ్ సురేఖ బీ టీఈఈఏ, కో-కన్వీనర్, సుధాకర్ వై బీ టీఈఈఏ, కో-కన్వీనర్, అలీ ఖాదర్‌లు కూడా పాల్గొన్నారు.

